RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
సెప్టెంబర్ : 12 గురువారం సంపుటి : 28 సంచిక : 218

దోర్నాల మండలంలో కలెక్టర్ తమీమ్ అన్సారియా

# విస్తృత పర్యటన





అగ్ని న్యూస్, పెద్ద దోర్నాల (సెప్టెంబర్ 11): జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా బుధవారం దోర్నాల మండలంలో విస్తృతంగా పర్యటించారు. ముందుగా మండలంలోని రామచంద్రకోట గ్రామాన్ని సందర్శించి జామ పంటను సాగుచేస్తున్న అంబటి తిరుపతి రెడ్డి కి సంబంధించిన పొలంను పరిశీలించి రైతుతో మాట్లాడారు. జామ పంట వలన ఎకరానికి ఎంత ఖర్చు అవుతుంది, సంవత్సరానికి ఎంత ఆదాయం వస్తుంది తదితర వివరాలను కలెక్టర్, రైతును అడిగి తెలుసుకున్నారు. ఈ జామ పంట సాగుకు సంబందించిన ప్లాంటేషన్ కు జాతీయ ఉపాధి హామీ పథకం కింద రైతుకు మూడు సంవత్సరాలకు గాను 4.57 లక్షల రూపాయలు వంద శాతం సబ్సిడీ తో మంజూరు చేయడం జరిగిందని, మొదటి సంవత్సరం 2.34 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరుగుతుందని ఎపిడి నిర్మల, ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కు వివరించారు.మార్కాపురం డివిజన్ పరిధిలో ఉద్యాన పంటలను ప్రోత్సహించేలా జాతీయ ఉపాధి హామీ పథకం పటిష్టం గా అమలు చేయాలని జిల్లా కలెక్టర్, ఎపిడీ ను ఆదేశించారు. అనంతరం ఇటీవల భారీ వర్షాల కారణంగా చిన్న దోర్నాల గ్రామం వద్ద దెబ్బతిన్న తీగలేరు వాగు చప్టా ను పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం చిన్న దోర్నాల గ్రామం వద్ద

2లో

## గ్రామీణ ప్రాంతాల్లో తాము చేసిన సేవలకు విలువ లేకుండా పోయింది - డాక్టర్ రాహుల్



విద్యుత్ షాక్ తో

# కార్మికుడు మృతి



## ఆ పార్టీకి.. ఆ వర్గం...దూరం కానుందా!!



**- గెలుపు కు కృషి చేసిన నాయకులు ఉన్నా వారిని దూరం పెట్టిన వైనం**

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (సెప్టెంబర్11): ఎస్సి నియోజకవర్గం యర్రగొండపాలెం మొదటి నుండి కొత్త రాజకీయాలకు కేంద్ర బిందువుగా మారింది.రాజకీయం పుట్టుక నుండి మహామహులను పరిచయం చేసింది. కానీ ఏ నాయకుడు నియోజకవర్గాన్ని అభివృద్ధిని చేయాలనే మాట మరిచింది మాత్రం వాస్తవం. గతంలో కొందరు నాయకులు నియోజకవర్గం లో కేవలం మెడికల్ క్యాంపులు, ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ జాబ్ మేళా లు నిర్వహించి, అధికారం చేపట్టిన అనంతరం నియోజకవర్గ ప్రజలను పూర్తిస్థాయిలో మోసం చేశారు. ప్రస్తుతం అదే రీతిలో నాయకులు ప్రవర్తిస్తున్నారని నియోజకవర్గ ప్రజానీకం అంటున్నారు. ఎస్సీ నియోజకవర్గ కాకముందు అభివృద్ధి కార్యక్రమాలు జరిగి ఉన్నాయి. గతంలో ఎర్రగొండపాలెం

2లో

## దోర్నాల మండలంలో కలెక్టర్ తమీమ్ అన్సారియా విస్తృత పర్యటన

మొదటి పేజి తరువాయి

ఎండిపోయిన బోరు బావికి వాటర్ రీఛార్జ్ నిర్మాణానికి చేపట్టిన పనులకు జిల్లా కలెక్టర్ శంకుస్థాపన చేశారు. పడిన వర్షం నీటిని బోరు బావులకు రీ ఛార్జ్ అయ్యేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, ఆర్ డబ్ల్యు ఎస్ అధికారులను ఆదేశించారు.తదుపరి పెద్ద దోర్నాల జూనియర్ కళాశాలను సందర్శించి మొక్కలు నాటి, కళాశాల ఆవరణలో నిర్మించిన ఇంకుడు గుంతను పరిశీలించారు. అనంతరం ఇంటర్మీడియట్ విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. బాగా చదువుకొని మంచి భవిష్యత్ పొందాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, విద్యార్థులకు సూచించారు. ఈ ఆవరణంలో ఇంటర్మీడియట్, డిగ్రీ క్లాసులు జరుగుచున్నవని, అదనపు గదులు అవసరమని కళాశాల ప్రిన్సిపాల్, కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, సబ్ కలెక్టర్ కు సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ సామాజికఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి రోగులకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. హాస్పిటల్ లో మౌలిక సదుపాయాలు, ఓపి, ఐపి బ్లాకులు,ఎమర్జెన్సీ వార్డులతో పాటు.. పలు విభాగాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఏపీఎంఎస్ఐడిసి కల్పించే సదుపాయాలు, అలాగే వైద్య సిబ్బంది సంఖ్య తదితర వివరాలను ఆసుపత్రి డాక్టర్ సంజీవ్ ను అడిగి తెలుసుకున్నారు. అలాగే అక్కడ ఉన్న రోగులతో వైద్య సదుపాయాలపై, వైద్యులు అందిస్తున్న సేవలపై ఆరా తీశారు. వైద్య సేవలు అందించడంలో అనేక ఫిర్యాదులు వస్తున్నాయని, వైద్య సేవలు అందించడంలో అలసత్వం వహించిన సిబ్బంది పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు. కలెక్టర్ వెంట మార్కాపురం సబ్ కలెక్టర్ వెంకట త్రినాగ్, యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు, తహసీల్దార్ శాంతి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో కార్మికుడు మృతి

మొదటి పేజి తరువాయి

అగ్ని న్యూస్,మార్కాపురం( సెప్టెంబర్ 11) : పట్టణంలోని తర్లపాడు రోడ్ లో గల ఆర్ఆర్ అంబరం అపార్ట్మెంట్ లో పని చేస్తున్న కార్మికుడికి కరెంట్ షాక్ తగిలి మృతి చెందాడు. మృతుని పేరు బందారు వెంకట్రావు(21) తండ్రి పేరు వెంకటేశ్వర్లు గా , ఇతనిది కొనకనమిట్ల మండలం గ్రామం గాజులపల్లి గ్రామం చెందిన గా స్థానికులు తెలిపారు. విషయం తెలుసుకున్న పట్టణ ఎస్ఐ సైదు బాబు సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## గ్రామీణ ప్రాంతాల్లో తాము చేసిన సేవలకు విలువ లేకుండా పోయింది - డాక్టర్ రాహుల్

మొదటి పేజి తరువాయి

అగ్ని న్యూస్,మార్కాపురం( సెప్టెంబర్ 11) : గ్రామీణ ప్రాంతాల్లో తాము చేసిన సేవలకు విలువ లేకుండా పోయింది అని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యుల జిల్లా సంఘం అధ్యక్షుడు డాక్టర్ రాహుల్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు, జీ.ఓ 85కి వ్యతిరేకంగా తమ ఆందోళనను,నిరసనను వ్యక్తం చేస్తూ,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రైమరీ హెల్త్ సెంటర్స్ డాక్టర్స్ అసోసియేషన్ పిలుపు మేరకు ప్రకాశం జిల్లా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు అందరూ నల్ల బ్యాడ్జీలు ధరించి బుధవారం విధులు నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రాహుల్, జనరల్ సెక్రటరీ డాక్టర్ ఖాదర్ మస్తాన్ బీలుమాట్లాడుతూ జీ.ఓ.నం. 85 ద్వారా, గిరిజన ప్రాంతాల్లో, గ్రామీణ ప్రాంతాల్లో తాము అందించిన సర్వీసుకు విలువ లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు.ఇలా అకస్మాత్తుగా జీవోను మార్చి సర్వీస్ కోటాను 30 నుండి 15 శాతం తగ్గించడం అన్యాయం అని తమ వృత్తి ప్రగతికి ఇది తీవ్రంగా విఘాతం కలుగ జేస్తోందని అన్నారు. కోవిడ్ – 19 సమయంలో తమ జీవితాలను, తమ కుటుంబ సభ్యుల జీవితాలను ప్రమాదంలో, పణంగా పెట్టి సేవలు అందించినప్పటికీ, ఇప్పుడు జీ.ఓ.85 ద్వారా పీజీ అవకాశాలు తగ్గించడం అన్యాయమని, ఇది ముఖ్యంగా గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లోని నిరుపేద ప్రజలకు నష్టం అని వారు అన్నారు.

# ఆ పార్టీకి.. ఆ వర్గం...దూరం కానుందా!!

మొదటి పేజి తరువాయి

నియోజకవర్గ అభివృద్ధి అంటే అభివృద్ధి ప్రదాతగా పేరుగాంచిన దివంగత నేత వేగినాటి కోటయ్య పేరును ప్రస్తుటంగా చెప్పుకోవచ్చు. ఆయన హయాంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు జరిగి ఉన్నాయి. నియోజకవర్గం మారడంతో నాయకులు కేవలం ఓట్లపై దృష్టి సారించారే తప్పా నియోజకవర్గ అభివృద్ధికి చర్యలు చేపట్టిన మాట మాత్రం శూన్యం నాడు సమితి ప్రెసిడెంట్ గా ఉన్న కోటయ్య చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలే మండలంలో శ్రీరామరక్షగా మారాయి. గతంలో ఆయన హయంలో నిర్మించిన పలు కార్యాలయాలు ప్రస్తుతం నడుస్తున్నాయంటే అది కూడా 1969 నుండి ఆయన గొప్పతనంగా చెప్పుకోవచ్చు. ఎంపీడీవో కార్యాలయం తో పాటు ప్రస్తుతం ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన అగ్రికల్చర్ నిర్మాణాలు, క్షేత్ర కార్యాలయాలు పట్టణంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ వైద్యశాల నిర్మాణాలు సైతం ఆయన హయాంలో నిర్మితమైనవేప్రస్తుతం వాటి రూపురేఖలు మాత్రమే మార్చారు. కొందరు నాయకులు వచ్చారు, వెళ్లారు కానీ అభివృద్ధి మాత్రం శూన్యం. ముఖ్యంగా ఎస్సీ నియోజకవర్గ ఏర్పాటు జరిగిన నాటి నుండి నేటి వరకు నియోజకవర్గంలో అభివృద్ధి గురివింద గింజ మాదిరిగా అని చెప్పవచ్చు. గతంలో దివంగత శాసనసభ్యులు పాలపర్తి డేవిడ్ రాజు హయాంలో మాత్రమే కొద్ది మేర అభివృద్ధి జరిగి ఉంది. అది కూడా ఆయన హయంలో ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కేంద్రీయ ఆట స్థలం డాక్టర్ అంబేద్కర్ ఆడిటోరియం తదితర శాశ్వత నిర్మాణాలను పెద్ద ఎత్తున చేపట్టి ఉన్నారు. డాక్టర్ ఆదిమూలపు సురేష్ హయాంలో ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణం జరిగినా కూడా అది నేటికి సైతం సఫలీకృతం కాలేదు. కేవలం నాడు ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణానికి చుట్టుపక్కల ఉన్న చిరు వ్యాపారులను బెదిరించి మరి వారి పొట్టను కొట్టి ఉన్నారు... చివరకు ఆ వర్గానికి చెందిన వారిని సైతం మోసం చేసి ఉన్నారు. కేవలం ఆయన హయాంలోని నియోజకవర్గ ప్రజలు పూర్తిస్థాయి ఇబ్బందులు పడ్డారని నియోజకవర్గ సాక్షాత్తు అధిష్ఠానానికి తెలియజేయడంతో ఆయనను ఇతర ప్రాంతాలకు మార్చారు. ఇతరులకు పట్టం కట్టపెడుతున్నారని వారు అంటున్నారు.. తమ వర్గం అని తెలిసి గెలిపించినా, ఆయన తమను మాత్రం పూర్తిస్థాయిలో ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆ పార్టీ వర్గాలు అంటున్నాయి. ఇప్పటికైనా వారు జాగ్రత్త వహించకుంటే జరగనున్న పంచాయతీ ఎన్నికలలో ఆ పార్టీ ఇబ్బందులు పడటం మాత్రం జగమెరిగిన సత్యం. మరి ఆ పార్టీ వర్గాలు ఏమైనా పార్టీ ఉన్నతికి చర్యలు చేపడతారో లేదో వేచి చూడాలి....

## కమల హ్యాపీ హోమ్స్ లో 40 వేలు పలికిన లడ్డు వేలంపాట



అగ్ని న్యూస్,మార్కాపురం (సెప్టెంబర్ 11): పట్టణంలోని కమల హ్యాపీ హోమ్స్ నందు శ్రీ లక్ష్మీ గణపతి ఉత్సవాల్లో భాగంగా ఐదవ రోజు బుధవారం లడ్డు వేలం పాట నిర్వహించారు.లడ్డు వేలం పాటలో బుస్సెట్టి నారాయణ దంపతులు 40 వేల రూపాయలకు లడ్డును కైవసం చేసుకున్నారని శ్రీ లక్ష్మీ గణపతి కమిటీ వారు తెలియజేశారు. అనంతరం వచ్చిన భక్తులకు పెనుగొండ కేశవరావు, డాక్టర్ పిచ్చి రెడ్డి సహకారంతో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పెనుగొండ కేశవరావు, డాక్టర్ పిచ్చిరెడ్డి, రావూరి సుబ్బారావు, గెల్లి సుబ్రహ్మణ్యం, కే.శ్రీకాంత్ లు పాల్గొన్నారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# ప్రభుత్వ పాఠశాలలో రక్తపరీక్షలు





అగ్నిన్యూస్,తర్లుపాడు(సెప్టెంబర్11): మండలంలోని చెన్నారెడ్డి పల్లి జిల్లాపరిషత్ పాఠశాలలో తర్లుపాడు పిహెచ్ సి సిబ్బంది, విద్యార్థులకు హెచ్ బి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, ఉపాధ్యాయులు కోటిమోహన్, ఏయన్ యం స్రవంతి,పి హెచ్ ఓ లు హెబ్సిబా,సుమ, మల్లేశ్వరి, సుమ అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# తపాల సేవలను ప్రజలందరు వినియోగించుకోవాలి




అగ్ని న్యూస్,గిద్దలూరు (సెప్టెంబర్ 11): అత్యుత్తమమైన తపాల సేవలను ప్రజలందరూ వినియోగించుకోవాలని విశ్రాంత ప్రధానోపాధ్యాయులు మార్కాపురం రామ్ భూపాల్ రెడ్డి తెలిపారు. గిద్దలూరు ప్రధాన తపాలా కార్యాలయంలో జరిగిన "డాక్ చౌపాల్" కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రామ్ భూపాల్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలోని ప్రజల సౌకర్యార్థం తపాలా శాఖ అనేక పొదుపు పథకాలు, బ్యాంకులకు దీటుగా, అనేక ఇతర పథకాల ద్వారా ఆకర్షణీయమైన వడ్డీలతో ప్రజలకు అనేక సేవలు అందించటం ఎంతో అభినందనీయమన్నారు. పోస్ట్ ఆఫీస్ లోని పథకాలను గ్రామీణ, పట్టణ ప్రజలు వినియోగించు కోవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు సర్కిల్ పోస్టల్ ఇన్స్పెక్టర్ టి. శ్రీనివాసులు, బజార్ పోస్ట్ మాస్టర్ జి. శ్రీనివాసరావు, ప్రధాన పోస్ట్ ఆఫీస్ ఇన్చార్జి పోస్ట్ మాస్టర్ అల్లం రవి, గిద్దలూరు, రాచర్ల, ముండ్లపాడు సబ్ ఆఫీస్ పరిధిలోని గ్రామీణ ప్రాంత పోస్టల్ ఉద్యోగులు, పోస్టల్ ఏజెంట్లు,ప్రజలు పాల్గొన్నారు.

# గణపతిని దర్శించుకున్న ఎమ్మెల్యే సోదరుడు



అగ్ని న్యూస్,గిద్దలూరు (సెప్టెంబర్ 11): పట్టణంలోని నంద్యాల రోడ్డులోని ఎన్టీఆర్ కాలనీలో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన గణపతిని గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు లోక్కు రమేష్,బిల్లా రమేష్, ఖాదర్ బాషా, టీడీపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పండ్ల తోటలను పరిశీలించిన ఏ పి యం ఐ పి ప్రాజెక్ట్ డైరెక్టర్



అగ్ని న్యూస్,మార్కాపురం (సెప్టెంబర్ 11): మండలంలోని తిప్పాయపాలెం, పెద్ద యాచవరం, ఇడుపూరు గ్రామాలలో బుధవారం ఏ పి యం ఐ పి ప్రాజెక్ట్ డైరెక్టర్ పీ.వీ.రమణా రైతు సేవా కేంద్రం సిబ్బంది చేస్తున్న ఈ పంట నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. తిప్పాయపాలెం గ్రామపరిధిలోని బత్తాయి తోటలను సందర్శించి, అందులో జింక్ దాతు లోపం ఉందని, దాని నివారణకు ఎకరాకు 1000 మిల్లి.లీటర్ల జింక్ జీవన ఎరువును డ్రిప్ ద్వారా పంపవచ్చని, లేదా 2 నుంచి 5గ్రాములు జింక్ సల్ఫేట్ 10రొజులకు ఒకసారి 3సార్లు పిచికారి చేయాలని రైతులకు సలహాలు అందజేశారు. అంతే కాకుండా రైతులకు రాయితీ పై అందించిన డ్రిప్ పరికరాలను కూడా పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డ్రిప్ జిల్లా సమన్వయ అధికారి ఓబయ్య, వీ.హెచ్.ఏ శివశంకర్ నాయక్, రైతులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## ప్రత్తి పంటను పరిశీలించిన ఏ.డీ.ఏ బాలాజీ నాయక్



అగ్నిన్యూస్,మార్కాపురం(సెప్టెంబర్11): పంటల క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా బుధవారం మండలంలోని నికరంపల్లి గ్రామంను ఏ.డీ.ఏ బాలాజీ నాయక్ సందర్శించారు. రైతు సేవా కేంద్రం సిబ్బంది పంట నమోదు చేస్తున్న వివరాలను పరిశీలించి, ప్రస్తుత ఖరీఫ్ సీజన్లలో వేసిన పంటలను ఈ నెల 15 వ తేదీలోపు నమోదు చేపించుకొని ఈ.కె.వై.సి చేపించుకోవాలని రైతులకు తెలియజేసారు. ప్రత్తి పంటను పరిశీలించి అందులో రసం పీల్చే పురుగులు అయిన పచ్చదోమ, తెల్లదొమలను గమనించి దాని నివారణకు ఇమిడా క్లోప్రిడ్ మరియు నీరు 1:4 నిష్పత్తి లో మొక్క లేత కాండానికి బ్రష్ తో పూస్తే రసం పీల్చే పురుగులను అదుపులో ఉంచుకోవడమే గాక, ఈ పద్ధతి వలన  ఖర్చు తగ్గడమే గాక, వాతావరణ కాలుష్యం కూడా తగ్గుతుందని రైతులకు  వివరించారు.  ఉధృతి ఎక్కువగా ఉన్నట్లయితే ఎకరాకు 300 గ్రాముల ఎసిఫేట్ లేదా 80 గ్రామ్ థయా మేథోక్జామ్ ను 200 లీటర్ల నీటికి కలిపి పిచికారీ చేయడం వలన రసం పీల్చే పురుగులను అరికట్టవచ్చుని వివరించారు.ప్రత్తిలో ప్రస్తుతం ప్రధాన సమస్యగా ఉన్న జింక్ ధాతువు లోపం వలన ఆకుల ఈనెలు ఆకుపచ్చగా ఉండి, ఆకుల మధ్యలో పసుపు రంగుకు మారడం గమనించవచ్చునని, దీని నివారణకు 100 గ్రామ్ జింక్ సల్ఫేటు 12% ద్రావణాన్ని 7 నుంచి 10 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారీ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.ఓ దేవిరెడ్డి శ్రీనివాసులు, నికరంపల్లి వీ.ఏ.ఏ జక్కి గణేష్ సాగర్, ఆ గ్రామ రైతులు పాల్గొన్నారు.

## పౌష్టికాహార కిట్లను పంపిణీ చేసిన డాక్టర్ షరీఫ్



అగ్ని న్యూస్,గిద్దలూరు (సెప్టెంబర్ 11): పట్టణ ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ షరీఫ్  గర్భవతులకు,బాలింతలకు తగిన సూచనలు సలహాలు ఇచ్చి, పౌష్టికాహార కిట్స్ పంపిణీ చేశారు. ప్రతిఒక్కరు అంగన్వాడి కేంద్రంలో ఇచ్చే పౌష్టికాహారం తప్పనిసరిగా వాడుకోవాలని నెలనెలా హాస్పిటల్ కి వచ్చి చెకప్ చెపించుకోవాలని ,ప్రతి ఒక్కరు ప్రభుత్వ వైద్యశాలలో లో కాన్పు చెపించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సుధారాణి, ఏ ఎన్ యం, ఆశా కార్యకర్తలు, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## అటవీ అమరవీరులకు ఘన నివాళి




అగ్ని న్యూస్,మార్కాపురం(సెప్టెంబర్ 11) :  జాతీయ అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా డిప్యూటీ డైరెక్టర్ ప్రాజెక్ట్ టైగర్, విగ్నేష్ అప్పావు అమరులైన అటవీ సిబ్బంది సేవలను కొనియాడుతూ వారి ఆశయాలు, నిబద్ధత ను గౌరవిస్తూ వారికీ ఆత్మ శాంతి కలగాలి అని ఘనంగా నివాళులు అర్పించారు. అటవీ సిబ్బంది, రక్షణ కోసం వెపన్స్ ట్రైనింగ్ ఇచ్చి వారికీ వెపన్స్ అందించటం జరిగింది. రేంజ్ ఆఫీసర్స్ కి కూడా త్వరలో రివొల్వెర్స్ ట్రైనింగ్ ఇవ్వటం జరుగుతుంది అని తెలియ జేశారు. అటవీ గ్రామాలలో వున్నా షెడ్యూల్డ్ తెగలతో సఖ్యత తో వుండి వారికీ అటవీ రక్షణ, వన్య ప్రాణి సంరక్షణ పట్ల అవగాహనా కార్యక్రమాలు నిరంతరం చేపట్టి వారిని అటవీ రక్షణలో భాగ్యస్వాములను చేయాలి అని తెలిపారు. మార్కాపూర్ డివిజన్ లోని అన్ని బేస్ క్యాంపులలో చెంచులను, పెట్టడం వారికీ పరోక్షంగా ఉపాధి కార్యక్రమాలు అనగా  జ్యూట్ బ్యాగ్స్ తయారీ, తేనెటీగలు ఎంపకం, మష్రూమ్ పెంపకం లాంటి అనేక కార్య క్రమాలను షెడ్యూల్డ్ ట్రైబ్స్ కీ ఇచ్చి వారికీ ఆర్థిక ఎదుగుదలకి ప్రోత్సహం ఇవ్వటం జరుగుతుంది. అని చెప్పటం జరిగింది. ఈ కార్యక్రమంలో దోర్నాల సబ్ డిఎఫ్ఓ వేణు, సిబ్బంది పాల్గొన్నారు.

## రజక కాలనీకి నీరు ఇప్పించండి



అగ్నిన్యూస్,తర్లుపాడు(సెప్టెంబర్11): మండల కేంద్రం తర్లుపాడు గ్రామం లోని రైల్వే గేట్ వద్ద గల రజక కాలనీ లో 10 రోజులుగా నీరు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఎలక్షన్ కి ముందు రజక కాలనీ ప్రజలు నీటి కోసం ఎంపీడీ ఓ కార్యాలయంలో ఖాళీ బిందెలతో నిరసన తెలిపారు. అప్పటి ఇంచార్జీ ఎంపీడీ ఓ బుర్రి వెంకటేశ్వర్లు అర్జీ స్వీకరించి నీటి సమస్య కోసం కొత్త బోరు వేయాల్సిందిగా పంచాయతీ కార్యదర్శికి సిఫారస్సు చేయగా పంచాయితీ కార్యదర్శి నూతన బోరు వేసి కొత్త మోటారు బిగించగా మూడు నెలలు ముచ్చటగానే కొత్త మోటార్ కాలిపోయిందని పక్కనే ఉన్న రైతు పొలం లో ఉన్న బోరు తో కొన్నిరోజులు పని జరిపి పబ్బం గడిపారు. ఇప్పుడు రైతు సేద్యం చేస్తుందడంతో నీరు ఆగిపోయాయి. కాలనీ వాసులకోసం వేసిన బోరు మోటార్ లో కొత్త మోటార్ ఎలా కాలిపోయిందని అసలు కొత్త మోటార్ బిగించకుండా పాత బోరు వేసి పని జరిపారని బుధవారం ఎంపీడీ ఓ కార్యాలయంలో  రజక కాలనీ ప్రజలు సీనియర్ అసిస్టెంట్ బుర్రి వెంకటేశ్వర్లు కు వినతిపత్రం అందజేశారు. మా కాలనీ కోసం వేసిన బోరులో కొత్త మోటార్ బిగించి రజక కాలనీ వరకే ఆ బోరు నీరు వచ్చేలా చర్యలు తీసుకోవాలని  కోరగా సూపర్డెంట్ ఆర్ డబ్ల్యూ ఎస్ ఏ ఈ నాగరాజుకు ఫోన్ చేసి రజక కాలనీ వాసులకు నీరు సత్వరమే వచ్చేలా మోటార్ ఏర్పాటు చెయ్యాలని చెప్పారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

అగ్ని దిన పత్రికలో  మీ ఇష్టమైన వారికి జన్మదిన  శుభాకాంక్షలు తెలపండి

కేవలం 499/- మాత్రమే   only soft copy

## రూ. 71 వేలు పలికిన జువిళ్ళ బావి వినాయక స్వామి లడ్డు



అగ్ని న్యూస్,గిద్దలూరు (సెప్టెంబర్ 11): పట్టణంలో గణేష్ ఉత్సవాల సందర్భంగా శర్మ వీధి జువ్విళ్ళ బావి వినాయక స్వామి దేవస్థానంలో ఏర్పాటు చేసిన గణేష్ లడ్డును కమిటీ సభ్యులు వేలంపాట నిర్వహించారు. వేలం పాటలో గిద్దలూరు పట్టణంలోని రికార్డు స్థాయిలో పలుకూరి ఆదినారాయణ 71,000 రూపాయలకు గణపతి లడ్డును కైవసం చేసుకున్నారు.

## పీఎం జన్ మన్ పథకాన్ని జిల్లాలో పటిష్టంగా అమలు చేయాలి






అగ్నిన్యూస్,దోర్నాల(సెప్టెంబర్ 11):గిరిజనుల అభివృద్దే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధాన మంత్రి జన జాతి ఆదివాసీ న్యాయ మహ అభియాన్ (పీఎం జన్ మన్) పథకాన్ని జిల్లాలో పటిష్టంగా అమలు జరిగేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, అధికారులను ఆదేశించారు. చినగుడిపాడు లోని రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ లో ప్రధాన మంత్రి జనజాతి ఆదివాసీ న్యాయ మహ అభియాన్ (పీఎం జన్ మన్) పథకం అమలుపై జరిగిన సమావేశంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా పాల్గొని, శాఖలు వారీగా చేపట్టిన పనులు, చర్యల పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గిరిజనుల అభివృద్దే లక్ష్యంతో గిరిజనులు , చెంచులు నివసిస్తున్న హాబిటేషనల్లో సురక్షితమైన గృహాలు , స్వచ్ఛమైన త్రాగునీరు, మెరుగైన ఆరోగ్య సంరక్షణ, విద్య, పోషకాహారం, రహదారి, టెలికమ్యూనికేషన్స్ కనెక్టివిటీ, అలాగే స్థిరమైన జీవనోపాధికి అవకాశాలతో వివిధ శాఖలకు సంబంధించిన 11 ఇండికేటర్స్ ను కేంద్ర ప్రభుత్వం నిర్దేశించడం జరిగిందన్నారు. ఆ ఇండికేటర్స్ ను సంబంధిత శాఖల అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షించుకొంటూ, గిరిజనుల జీవన ప్రమాణాలు మెరుగులా డేలా సంబంధిత శాఖల అధికారులు కృషి చేయాలన్నారు. ఆయా శాఖల ద్వారా చేపట్టిన పనులను క్షేత్ర స్థాయిలో ఎంపిడిఓ లు పరిశీలించాలన్నారు. గిరిజనులు వంద శాతం ఆధార్ కార్డులు కలిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. పీఎం జన్ మన్ పథకం లక్ష్యాన్ని, ముఖ్య ఉద్ధేశ్యం ను గిరిజనులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించడంలో విస్తృతంగా అవగాహనా కార్యక్రమాలు చేపట్టేలా సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డిటి ప్రత్యేక అధికారి కె. నాగరాజు, ఐటిడిఏ పీఓ సురేష్ కుమార్, డిటిడబ్ల్యూఓ జగన్నాధ రావు, డిఆర్డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ వసుంధర, ఐసిడిఎస్ పిడి మాధురి, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీనివాస రావు, హౌసింగ్ పిడి శ్రీనివాస ప్రసాద్, లీడ్ జిల్లా మేనేజర్ రమేష్ బాబు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ సురేష్ కుమార్, జిల్లా విద్యా శాఖాధికారి సుభద్ర, గ్రౌండ్ వాటర్ డిడి విద్యా సాగర్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సిఐని మర్యాద పూర్వకంగా కలిసిన బిజెపి నాయకులు



అగ్నిన్యూస్,మార్కాపురం సెప్టెంబర్11):నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మార్కాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్బారావు ను బిజెపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మార్కాపురం సర్కిల్లోని సమస్యలు, శాంతిభద్రతలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేషనల్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ శాసనాల సరోజిని, మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పైడిమర్రి శ్రీనివాసరావు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మొర్రిబోయిన చెన్నయ్య , జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు బొంతల కృష్ణ, జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి మద్దెల లక్ష్మీదేవి, పట్టణ ఉపాధ్యక్షులు గోనుగుంట్ల శ్రీధర్,బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పొట్టి గురునాథం తదితరులు పాల్గొన్నారు.

## సి ఐ కి శుభాకాంక్షలు తెలిపిన తెదేపా నాయకులు



అగ్ని న్యూస్,మార్కాపురం (సెప్టెంబర్ 11): సి ఐ గా నూతన బాధ్యతలు చేపట్టిన సుబ్బారావును బుధవారం తెదేపా నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సత్కరించారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో తెదేపా మండల పార్టీ అధ్యక్షులు జవ్వాజి రామానుజుల రెడ్డి, మాజీ, ఏఎంసీ చైర్మన్ కాకర్ల శ్రీనివాసులు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు గొలమారి నాసర్ రెడ్డి, కాకర్ల ప్రసాదు, జంకె రమణారెడ్డి లు ఉన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# అంబవరం లడ్డు రూ. 83,500




అగ్నిన్యూస్,గిద్దలూరు(సెప్టెంబర్11): మండలంలోని అంబవరం గ్రామం బొడ్రాయి యూత్ ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవాల సందర్భంగా వినాయక స్వామి దేవస్థానంలో ఏర్పాటు చేసిన గణేష్ లడ్డును కమిటీ సభ్యులు వేలంపాట బుధవారం నిర్వహించారు. ఈ వేలం పాటలో ఇసిరెడ్డి బాల వెంకట్ రెడ్డి రికార్డు 83,500 రూపాయలకు గణపతి లడ్డును కైవసం చేసుకున్నారు.

# ఒంటేరు నాగేశ్వరరావును పరామర్శించిన ఎమ్మెల్యే తాటిపర్తి



అగ్ని న్యూస్,పెద్ద దోర్నాల,సెప్టెంబర్ 11: మండలంలోని హసానబాద్ గ్రామానికి చెందిన మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ ఒంటేరు నాగేశ్వరరావు ఇటీవల శస్త్ర చికిత్స చేయించుకుని ఇంటిలో విశ్రాంతి తీసుకుంటున్నారు. స్థానిక శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ బుధవారం హసానాబాద్ గ్రామంలో ఆయన స్వగృహానికి వచ్చి పరామర్శించారు మ.ఎమ్మెల్యేవెంట స్థానిక నాయకులు గంటా వెంకటరమణారెడ్డి, వెన్న వెంకటేశ్వర్ రెడ్డి, గుమ్మ ఎల్లేష్, ఎక్కంటి వెంకటేశ్వర్ రెడ్డి, మజీద్, రావికింది రామారావు, రసూల్, లాలూ నాయక్, సాదం పిచ్చయ్య, వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.





# రికార్డు స్థాయిలో రూ. 1,51,116 కు స్వామి వారి లడ్డును దక్కించుకున్న అబ్బు ఓబయ్య

అగ్ని న్యూస్,గిద్దలూరు (సెప్టెంబర్ 11): పట్టణంలోని సంజీవరెడ్డి నగర్ లో హెచ్ డి యఫ్ సీ బ్యాంకు వద్ద గత 5 రోజులుగా జరుగుతున్న గణేష్ ఉత్సవాలు బుధవారం ముగిశాయి. కమిటీ సభ్యులు ఉత్సవాలని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన లడ్డు వేలంపాటలో అబ్బు ఓబయ్య రూ. 1,51,126 గణపతి లడ్డును కైవసం చేసుకున్నారు.

# ఘనంగా గణనాథుని నిమజ్జనం



అగ్నిన్యూస్,మార్కాపురం(సెప్టెంబర్11): గణేష్ నవరాత్రులలో భాగంగా 5వ రోజు బుధవారం మండలంలోని దరిమడుగు గ్రామం వడ్డె రాజుల కాలనీ వినాయకుని నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐదు రోజులుగా పూజలు నిర్వహించుకుని నిమజ్జనానికి బయలుదేరిన గణనాథునికి కాలనీలో ట్రాక్టర్ పై ఊరేగింపుగాయువత, గ్రామ పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొని జై బోలో గణేష్ మహరాజ్ అంటూ నినాదాలతో గ్రామం లో ఒక పండుగ వాతావరణంలా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విఘ్నేశ్వర సంఘం కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# అట్టహాసంగా గణనాథుని నిమజ్జనం

అగ్ని న్యూస్,తర్లుపాడు (సెప్టెంబర్ 11): మండల కేంద్రం తర్లుపాడు గ్రామం లో మెయిన్ బజార్ లో వినాయక చవితి సందర్భంగా ఆర్యవైశ్య యూత్,యాదవ యూత్,గణేష్ రెడ్డి యూత్,పోలేబోయిన బజార్ల ఆధ్వర్యంలో గణేష్ విగ్రహాలు ఏర్పాటు చేశారు. ఐదు రోజులపాటు భక్తులు అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించారు. ఐదవ రోజు సాయంత్రం స్థానిక బొడిచర్ల వద్ద ఉన్న గుండ్లకమ్మ లో నిమజ్జనానికి బయలుదేరాయి.ఈ సందర్భంగా ఆర్యవైశ్య గణేష్ విగ్రహం వద్ద తర్లుపాడు ఎస్ ఐ రాజ్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆర్య వైశ్య సంఘం పెద్దలు పోలేపల్లి జనార్ధన్, గాధంశెట్టి గిరి, కశెట్టి జగన్, దోగిపర్తి మల్లిఖార్జున ఎస్ ఐ ను సాలువాతో సత్కరించారు. అన్ని విగ్రహాల వద్ద లడ్డు వేలం పాటలు ఘనంగా నిర్వహించారు. ఐదు రోజులపాటు అన్ని యూత్ ల వారు అన్నదాన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ రాజ్ కుమార్ ఈ ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు ముందుగా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, అన్ని యూత్ సంఘ నాయకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## వేలంపాట లో స్వామి లడ్డు కైవసం చేసుకున్న జనార్ధన్



అగ్ని న్యూస్, తర్లుపాడు (సెప్టెంబర్ 11): మండల కేంద్రం తర్లుపాడు లోని మెయిన్ బజార్ లో ఏర్పాటు చేసిన వినాయక స్వామి మండపంలో బుధవారం స్వామివారి లడ్డు వేలంపాట నిర్వహించారు. వేలంపాటలో స్వామివారి లడ్డును వాసవి సత్రసముదాయాల సహాయ కార్యదర్శి పోలేపల్లి జనార్ధన్, 27 వేల రూపాయలకు కైవసం చేసుకున్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు జగన్, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

## రేంజ్ ఆఫీసర్ లతో డిప్యూటీ డైరెక్టర్ సమావేశం



అగ్ని న్యూస్,గిద్దలూరు (సెప్టెంబర్ 11): పట్టణంలోని అటవీశాఖ కార్యాలయంలో డిప్యూటీ డైరెక్టర్ వైవి నరసింహారావు ఆధ్వర్యంలో గిద్దలూరు గుండ్లకమ్మ, తురిమెళ్ళ , బేస్తవారిపేట రేంజి ఆఫీసర్లతో ప్రొటెక్షన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అటవీ ప్రాంతంలో వృక్షాలను కాపాడడం, జంతు సంరక్షణ చర్యలపై సమీక్షించారు. అటవీ ప్రాంతంలో అసాంఘిక కార్యకలాపాలకు అవకాశం లేకుండా చూడాలని ఆదేశించారు.

## మానవత్వం చూపిన ఉపాధ్యాయులు



అగ్ని న్యూస్,కొమరోలు (సెప్టెంబర్ 11): తాటిచర్లమోటు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న బోగులు  చక్రధర్ అనే విద్యార్థి పాఠశాల నుంచి ఇంటికి వెళుతుండగా ప్రమాదవశాత్తు క్రింద పడి కాలు విరిగింది. ఈ విషయాన్ని తెలుసుకున్న ప్రధానోపాధ్యాయులు టి.శ్రీనివాస రెడ్డి,ఇతర ఉపాధ్యాయుల సహకారంతో  విద్యార్థి వైద్య ఖర్చుల నిమిత్తము రూ 10 వేలు విద్యార్థి తల్లిదండ్రులకు అందజేశారు. విద్యార్థి త్వరగా కోలుకోవాలని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఆకాంక్షించారు.

## వరద బాధితుల కోసం మంత్రి సత్య కుమార్ కు విరాళం అందచేసిన బీజేపీ నాయకులు



అగ్ని న్యూస్,విజయవాడ (సెప్టెంబర్ 11) : విజయవాడ వరద బాధితుల సహాయార్థం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ ని కలిసి జిల్లా బీజేపీ నాయకులు విరాళం అందించారు.ప్రకాశం జిల్లా రాచర్ల మండలానికి చెందిన నాగేశ్వర ఆయుర్వేదిక్ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఆకుల నాగేష్ ( బిజెపి జిల్లా నాయకులు) లక్ష రూపాయల చెక్కును ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శిరసనగండ్ల శ్రీనివాసులు,గిద్దలూరు నియోజకవర్గ కన్వీనర్ మంచాల బ్రహ్మేశ్వర ప్రసాద్,కో- కన్వీనర్ గుమ్మ రాముడు, రాచర్ల మండల బిజెపి నాయకులు పులి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## 18 వ బ్లాక్ లో లక్ష పలికిన లడ్డు వేలంపాట



అగ్ని న్యూస్,మార్కాపురం (సెప్టెంబర్ 11): పట్టణంలో 18వ బ్లాక్ నందు శ్రీ వర సిద్ధి వినాయక గుడి వద్ద ఐదు రోజులు పూజ కార్యక్రమాలు నిర్వహించుకున్న అనంతరం బుధవారం లడ్డు వేలం పాట జరిగింది. ఇందులో భాగంగా లడ్డు అత్యధికంగా లక్ష 116 లు పలికింది. ఈ వేలంపాటను ఏరువ శ్రీనివాసులు కుమార్తె ఏరువ ప్రణవి  సొంతం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో  టిడిపి పట్టణ బీసీ సెల్  అధ్యక్షుడు పిన్నికి శివ,  మండ్లా శ్రీనివాసులు, పిన్నిక చక్రపాణి, శివలింగం, తిరుమల, కమిటీ మెంబర్లు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి

కేవలం 499/- మాత్రమే only soft copy

Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)